

# నవభూమి

## నల్లగొండ

అనుబంధం

21 మార్చి ,2025 శుక్రవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in


## డ్రగ్స్,గంజాయి మాదక ద్రవ్యాలను

# తరిమికొట్టాలి

◆ డీవైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మిర్యాలగూడలో 2 కే రన్




**మిర్యాలగూడ నవభూమి మార్చి 20:-**డ్రగ్స్,గంజాయి వంటి మాదకద్రవ్యాలను నేటి యువత తరిమికొట్టాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రవినాయక్ కోరారు.భగత్ సింగ్ స్మారక విద్యార్థి యువజనోత్సవాలలో భాగంగా గురువారం మిర్యాలగూడ పట్టణంలో ఎస్ఎఫ్ఐ,డీవైఎఫ్ఐ సంఘాల ఆధ్వర్యంలో డ్రగ్స్ గంజాయి మాదకద్రవ్యాలు నిర్మూలించాలని 2 కే రన్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత ఇక చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా వాటిని అధిగమించి చదువులో,సేవా కార్యక్రమాల్లో,క్రీడా రంగాల్లో ముందుండాలని అన్నారు.మాదక ద్రవ్యాల వలన యువత బంగారు భవిష్యత్తు నాశనం అవుతుందని ఆ మత్తులో ఎవరూ పడకూడదన్నారు. విద్యార్థులను, యువతను చైతన్యపరచడంలో ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ సంఘాలు ఎల్లప్పుడూ ముందుంటాయని ఆయన అన్నారు.భగత్ సింగ్,రాజ్ గురు,సుఖ్ దేవ్ లకు నిజమైన నివాళి అంటే యువత ప్రభుత్వ విధానాలను,మతోన్మాదం మీద పోరాటం చేయటమే అని వారు అన్నారు.భగత్ సింగ్ మతోన్మాదం మీద ఆనాడే పోరాటం చేశారని,అందుకే నేటి యువత వారి ఆశయాలు ముందు తీసుకు పోవాలంటే మతోన్మాదానికి వ్యతిరేకంగా పోరాటం చేయాలని వారు అన్నారు.అవినీతి, మతోన్మాదం, డ్రగ్స్,గంజాయి,అశ్లీల సినిమాలు, కార్పొరేట్ క్రీడలు, అత్యాచారాలు, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, మద్యం, కల్తీ, ఇవే కాక రాజకీయ రంగంలో,ఆర్థిక రంగంలో రుగ్మతల మీద,దేశంలో విద్య కషాయికరణకు,మతోన్మాదానికి,డ్రగ్స్,మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా విద్యార్థులు,యువకులు పోరాడాలని, ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పతాని శ్రీను,ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు జగన్ ,సైదా నాయక్,డీవైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పల్ల భిక్షం,ఎస్ఎఫ్ఐ దామరచర్ల మండల కార్యదర్శి వీరన్న,రమేష్,శివ,వంశీ,రాజు,అఖిల్,మహేష్,సురేష్ పాల్గొన్నారు.

# మిర్యాలగూడ అభివృద్ధి, ట్రాఫిక్ మెరుగుకై చర్యలు






# కేటీఆర్‌కి ఘనస్వాగతం

◆ కొత్తగూడెం వద్ద కేటీఆర్‌కి స్వాగతం పలుకుతున్న బిఆర్ఎస్ శ్రేణులు




**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మార్చి 20** బిఆర్ఎస్ రజతోత్సవ వేడుకల సన్నాహక సమావేశాలు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న నేపథ్యంలో బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ,మాజీ మంత్రి కేటీఆర్ సూర్యపేట వెళుతున్న నేపథ్యంలో కొత్తగూడెం వద్ద మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా భువనగిరి నియోజకవర్గం లోని బీబీనగర్, భువనగిరి వలిగొండ, పోచంపల్లి మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ విజయవాడ హైవే లో కొద్దిసేపు అక్కడ ఆగి కార్యకర్తలు అందరికీ వందనాన్ని తెలిపారు. ఈ సందర్భంగా మాజీ విప్ గొంగిడి సునీత, మాజీ ఎమ్మెల్యే బూడిది బిక్షమయ్యగౌడ్ , మాజీ జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, భువనగిరి జిల్లా పార్టీ అధ్యక్షులు కంచర్ల రామకృష్ణారెడ్డి, నల్గొండ జిల్లా పార్టీ అధ్యక్షులు రవీంద్ర కుమార్, రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి, సార్ వాళ్ళతో ఘనంగా సన్మానించారు. అనంతరం తిరిగి ఆయన సూర్యాపేట వైపు కదిలారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, పి ఎస్ ఎస్ చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి, మాజి జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, మాజీ వైస్ చైర్మన్ బాత్క లింగస్వామి, మండల, పట్టణ శాఖ అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి, సీత వెంకటేష్, మండల పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి చిలువేరు బాలనరసింహ, గునిగంటి మల్లేష్ గౌడ్, నాయకులు ముత్యాల మహిపాల్ రెడ్డి, పగిళ్ల సుధాకర్ రెడ్డి, కీసర్ల మహిపాల్ రెడ్డి ఆర్ల వెంకటేష్ ఐతరాజు బిక్షపతి, మంగళపల్లి శ్రీహరి యువ నాయకుడు చింతకింది కిరణ్, సీత శ్రవణ్ , కందడి రఘు కుమార్ రెడ్డి,నోముల ఉపేందర్ రెడ్డి, గోదాసు అనిల్, కొయ్యడ కిరణ్,చిలువేరు భూషణ్, ఉన్నారు.



# విద్యుత్ షాక్‌తో నేలపట్ల సైదులు మృతి





**గరిడేపల్లి నవభూమి:** గరిడేపల్లి మండలంలోని పొనుగోడు గ్రామంలో పొలంలో విద్యుత్ షాక్ గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన బుధవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కటకం గోపయ్య పొలంలో విద్యుత్ లైను తెగి కింద పడడంతో పొలం పనులు కోసం వెళ్లిన నేలపట్ల సైదులు (32) విద్యుత్ షాకు గురై అక్కడే మృతి చెందాడు మృతుడి తమ్ముడు నిలపట్ల గురుమూర్తి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై చలిగంటి నరేష్ తెలిపారు

# సన్నాహక సమావేశానికి బయలుదేరిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



**కోదాడ మార్చి 20(నవభూమి ప్రతినిధి)** సూర్యాపేట జిల్లా కేంద్రంలో కేటీఆర్ జిల్లా పర్యటన లో భాగంగా ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు గురువారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా ఏప్రిల్ 27 వరంగల్ లో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ సిల్వర్ జూబ్లీ సంబరాలను విజయవంతం చేసేందుకు సూర్యాపేట జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సన్నాహక సమావేశం కార్యక్రమంలో పార్టీ శ్రేణులకు బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామరావు దిశా నిర్దేశం చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చింతా కవితారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు, మాజీ సర్పంచ్ శోభారాణి, దొంగల లక్ష్మీనారాయణ, నాయకులు పొట్టా కిరణ్ , దొంతగాని అప్పారావు, ముత్తవరపు రమేష్, అబ్దుల్ నబి, తదితర నాయకులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఆస్తిపన్ను చెల్లించని దుకాణాల సీలు



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 20:-** మిర్యాలగూడ మునిసిపల్ పరిధిలో ఆస్తిపన్ను చెల్లించని దుకాణాలు, లాడ్జిలను సీలు వేసే కార్యక్రమం ఐదో రోజు గురువారం కొనసాగింది. సాగర్ రోడ్డు హనుమాన్ పేట ఫ్లై ఓవర్ వద్ద ఉన్న అతిథి లాడ్జి, అనుబంధ దుకాణాలు సుమారు రూ.3,92,844లు బకాయి ఉండటంతో దుకాణాలు, లాడ్జిలకు సీలు వేశారు. అదేవిధంగా డాక్టర్స్ కాలనీలో మేఘన ఆటో కన్సల్టెంట్ రూ.2,78,000లు బకాయి ఉండగా రెడ్ నోటీసు ఇచ్చిన అనంతరం చెల్లించక పోవడంతో సీలు వేశారు. కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్, రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానశ్వరి, సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బంది కూడ పాల్గొన్నారు.



# మిర్యాలగూడ అభివృద్ధి, ట్రాఫిక్ మెరుగుకై చర్యలు

- ప్రధాన రోడ్డుపై పండ్లు, కూరగాయల చిరువ్యాపారులకు
- రెండు నెలల్లో పూర్తి చేయాలి
- ప్రజల సహకారంతో ఫ్లైఓవర్ కింద అత్యాధునిక మార్కెట్ ఏర్పాటు
- ఎమ్మెల్యే బిఎల్ఆర్







**మిర్యాలగూడ నవభూమి, మార్చి 20:-** మిర్యాలగూడ పట్టణ అభివృద్ధి, ట్రాఫిక్ నియంత్రణ మెరుగు కార్యక్రమంలో భాగంగా శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ పట్టణంలోని హనుమాన్ పేట ఫ్లైఓవర్ స్పాన్(ఖానా)లలో ఉన్న ఖాళీ స్థలంలో వాహనాల పార్కింగ్, పండ్ల, దుకాణాలు అత్యాద్దునీకంగా ఏర్పాటు చేసేందుకుగాను మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్, డిఎస్పీ కె. రాజశేఖర్ రాజు తో కలిసి గురువారం పరిశీలించారు. ప్రధాన రహదారిపై ఉన్న చిరువ్యాపారులను తరలించే, ప్రయత్నంలో భాగంగా అధికారులతో కలసి సుమారు 400 మీటర్ల మేర ఫ్లై ఓవర్ కింద వృధాగా ఉన్న స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఉన్న పరిస్థితులు ఇప్పుడు లేవన్నారు. హౌసింగ్ బోర్డు కాలనీ నుండి హనుమాన్ పేట ఫ్లైఓవర్ వరకు ముఖ్యంగా సాగర్ రోడ్లో విపరీతమైన ట్రాఫిక్ పెరిగినందువలన వీధి వ్యాపారుల తోపుడు బండ్లతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని ప్రజల నుండి పెద్ద ఎత్తున ఫిర్యాదులు అందుతున్న నేపథ్యంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయక తప్పడం లేదన్నారు. తోపుడుబండ్ల వారి సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని, ఫ్లైఓవర్ కింద అన్ని సౌకర్యాలతో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసేందుకు నిశ్చయించామన్నారు. కొన్ని స్పాన్(ఖానా)లలో డీసీఎంలు, బొలెరోలు, జెసిబి లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. చిరువ్యాపారులకు మంచి అనువైన స్థలమని ఆయన అన్నారు. ఫ్లై ఓవర్ ఇరువైపులా ఉన్న సర్వీస్ రోడ్ల నిర్మాణం, ఫ్లై ఓవర్ కింది భాగంలో సీసీ ఫ్లోరింగ్ పనులు వెంటనే చేపట్టాలని మునిసిపల్ కమీషనర్ ఎండి. యూసుఫ్, డిఇఇ బి. వెంకన్నను ఆదేశించారు. విపక్షాలు విమర్శలు చేయడం మానుకోవాలని,మిర్యాలగూడ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యేలా ప్రభుత్వ నిర్ణయానికి సహకరించాలని కోరుతున్నామన్నారు. ప్రతి అంశాన్ని రాద్ధాంతం చేయడమే పనిగా ప్రతిపక్షాలు ఉండటం శోచనీయమన్నారు. విపరీతంగా పెరిగిన పట్టణ జనాభా ప్రజల సౌకర్యం కోసం విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ప్రత్యేక ఫీడర్లు ఏర్పాటు చేయాలని తాను అసెంబ్లీలో ప్రస్తావించగా, దానిని తప్పుడు ప్రచారం చేయటం ప్రతిపక్ష పార్టీల విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. మిర్యాలగూడ అభివృద్ధి కోసం తమ అనుభవంతో ఎలాంటి సలహాలు ఇచ్చిన పాటించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు, ఎంపిడిఓ ఎం. శేషగిరిశర్మ, డిఎల్పిఓ రాఘవ రావు, ఒన్ టౌన్ ఇన్స్పెక్టర్ మోతిరాం, ఆర్ అండ్ బి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నేటి నుండి ఎస్ఎస్సి పరీక్షలు

# సిసి కెమెరాల మధ్య పకడ్బందీ ఏర్పాట్లు

- 12 కేంద్రాలలో 2,737 మంది విద్యార్థులు

**మిర్యాలగూడ నవభూమి, మార్చి 20:-** మిర్యాలగూడ పట్టణంలో ఈనెల 21 నుండి నుండి ఎస్ఎస్సి పరీక్షలు జరుగుతాయని అన్ని కేంద్రాల వద్ద పకడ్బందీ ఏర్పాటు చేసినట్లు మిర్యాలగూడ మండల విద్యాధికారి లావురి బాలునాయక్ తెలిపారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మిర్యాలగూడ పట్టణంలో 12 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎస్ఎస్సి పరీక్షలు ఉదయం 9:30 గంటల నుంచి మధ్యాహ్నం 12:30 వరకు జరుగుతాయన్నారు. అన్ని కేంద్రాలలో పరీక్షలకు హాజరై విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలను కల్పించామన్నారు. మిర్యాలగూడ పట్టణంలోని 12 పరీక్ష కేంద్రాలలో 2,737 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారని తెలిపారు. బాలురు 1,417 బాలికలు 1,320 విద్యార్థులు పరీక్షలు రాయనున్నారని తెలిపారు. ప్రభుత్వ ఉన్నత పాఠశాల 200 మంది విద్యార్థులు, జడ్పి బాలికల ఉన్నత పాఠశాలలో 200 మంది విద్యార్థులు, సెంట్ మేరీ హైస్కూల్లో 227 మంది విద్యార్థులు, భారత్ హైస్కూల్లో 150 మంది విద్యార్థులు, హౌసింగ్ బోర్డ్ కాలనీలో గల చైతన్య హైస్కూల్లో 200 మంది విద్యార్థులు, బకాల్వాడ జడ్పి హైస్కూల్లో 200 మంది విద్యార్థులు, ఎస్పిఆర్ స్కూల్లో 280 మంది విద్యార్థులు, కాకతీయ స్కూల్లో 240 మంది విద్యార్థులు, కృష్ణవేణి స్కూల్లో 240 మంది విద్యార్థులు, అభ్యాస్ టెక్నో హైస్కూల్లో 280 మంది విద్యార్థులు, కృష్ణ కాలనీ శ్రీ చైతన్య స్కూల్లో 280 మంది విద్యార్థులు, శివాని హైస్కూల్లో 240 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని బాలు నాయక్ తెలిపారు. 12 కేంద్రాలలో 12 చీఫ్ సూపరింటెండెంట్లు, 12 డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, 150 మంది ఇన్విజిలేటర్లను నియమించామన్నారు. ప్రతి కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ, పోలీస్ శాఖ సిబ్బంది సేవలు వినియోగించుకుంటున్నామని తెలిపారు. ప్రతి పరీక్షా కేంద్రంలో విద్యార్థులకు మంచినీటి వసతి విద్యుత్ సౌకర్యం కల్పించడం జరిగిందన్నారు. ఆన్ లైన్ ద్వారా డౌన్లోడ్ చేసుకున్న హాల్ టికెట్లతో విద్యార్థులు పరీక్ష కేంద్రానికి హాజరు కావచ్చని తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో సెల్ ఫోన్లు పూర్తిగా నిషేధమన్నారు.



## ఆటో డ్రైవర్ల సమస్యపై ప్రభుత్వాన్ని నిలదీయాలి

### మాజీ మంత్రి కెటిఆర్‌ను కోరిన యూనియన్ నేతలు



**మిర్యాలగూడ నవభూమి, మార్చి 20:-** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు సూర్యాపేట పర్యటనలో భాగంగా నార్కట్పల్లి వివేరా హెూటల్ వద్ద గురువారం తెలంగాణ ఆటో మోటార్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ నాజర్ అలీ మీర్జా, నల్లగొండ జిల్లా అధ్యక్షులు కలగోని యాదయ్య గౌడ్ కలిసి ఆటో కార్మికులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అసెంబ్లీలో నిలదీయాలని కోరారు. ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు మాకు అండగా నిలబడి ప్రభుత్వంపై పోరాడి మాకు న్యాయం చేయాలని నల్గొండ జిల్లా ఆటో డ్రైవర్లు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ని కలిసిన వారిలో ఆటో డ్రైవర్లు సైదులు, వెంకన్న, చోటు, సోహెల్, శంకర్, ఖాజా మొయిన్ మీర్జా, నరేందర్, గోరేమియా, జానీ ఆటో డ్రైవర్లు ఓనర్లున్నారు

## విశ్వా వసు నామ సంవత్సర పంచాంగం ఆవిష్కరణ



**మిర్యాలగూడ నవభూమి,మార్చి 20:-** అర్చక పురోహిత సమాఖ్య ఆధ్వర్యంలో రూపొందించిన విశ్వావసునామ సంవత్సర పంచాంగాన్ని జిల్లా వైదిక బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు గుదే లక్ష్మీ నరసయ్య శర్మ, బ్రాహ్మణ అఫీషియల్ ప్రొఫెషనల్ జిల్లా అధ్యక్షులు రాయప్రోలు మురళీమోహన్ శర్మలు గురువారం స్థానిక శివాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బ్రాహ్మణులు సమిష్టిగా ఉన్నప్పుడే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. వెనుకబడిన వారికి చేయూతనివ్వాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు జరుపుతున్న సంక్షేమ పథకాలు పేద బ్రాహ్మణులకు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సంఘ అభివృద్ధికి సమిష్టిగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు పైడిమర్రి ప్రసాద్ శర్మ. కాటేపల్లి లక్ష్మీ నరసింహమూర్తి. బోయినపల్లి వెంకట రమణారావు. చిట్యాల శ్రీనివాస్ శర్మ. పులి కృష్ణమూర్తి. రాధాకృష్ణ శర్మ. భైరవభట్ల లక్ష్మీనారాయణ శర్మ నాగేంద్ర శర్మ అనంత కృష్ణశర్మ పాల్గొన్నారు

## పదో తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం



**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి మార్చి 20** శుక్రవారం జరగనున్న పదవ తరగతి పరీక్షల కోసం పురపాలక కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాల, స్థానిక కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో అన్ని ఏర్పాట్లను సిద్ధం చేస్తామని మండల విద్యాధికారి ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం బాలికలఉన్నత పాఠశాల లో ఏర్పాట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా మొత్తం 562 మంది విద్యార్థులు పదవ తరగతి పరీక్షల రాస్తున్నారు ఆయన తెలిపారు. ఇందులో బాలికల పాఠశాలలో 155 మంది, బాలురు పాఠశాలలో 220, కృష్ణవేణి పాఠశాలలో 187 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తారని ఆయన తెలిపారు విద్యార్థులు ఉదయం 8:30 లోపే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని వారు అన్నారు. 9:30 నుండి 12 గంటల వరకు పరీక్షలు నిర్వహణ ఉంటుందని వారు తెలిపారు. విద్యార్థులు ఎలాంటి ఎలక్ట్రానికల్ పరికరాలు ,వాచ్లు లేకుండా పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని ఆయన అన్నారు.

### బియ్యం పరిశ్రమలకు ప్రత్యేక విద్యుత్, గృహెూపయోగ, వాణిజ్య రంగానికి

# మరో విద్యుత్ ఫీడర్ ఏర్పాటు చేయాలి





**మిర్యాలగూడ నవభూమి, మార్చి 20:-** మిర్యాలగూడ శాసనసభ నియోజకవర్గంలో ముఖ్యంగా మిర్యాలగూడ పట్టణం, మండలంలో పరిశ్రమలకు ముఖ్యంగా బియ్యం పరిశ్రమలకు ప్రత్యేక విద్యుత్ ఫీడర్, గృహెూపయోగ, వాణిజ్య విద్యుత్ అవసరాలకు మరొక ఫీడర్ ఏర్పాటు చేయాలని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బి ఎల్ ఆర్ కోరారు. గురువారం స్థానిక రైస్ మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో జరిగిన విద్యుత్ అధికారుల, రైస్ మిల్లర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బియ్యం పరిశ్రమ కోసం ప్రత్యేక విద్యుత్ లైన్ కోసం అసెంబ్లీలో చర్చించడంతో ప్రభుత్వం స్పందించిందని సమస్య పరిష్కరించేందుకు విద్యుత్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేశామన్నారు.గతంలో జరిగిన తప్పిదాలను పునరావృతం కాకుండా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లానన్నారు. మిర్యాలగూడ ప్రాంతంలో ముఖ్యంగా ఆసియా ఖండంలోనే ఎక్కువ రైస్ మిల్లులు ఏర్పాటు చేయడంతో విద్యుత్ వినియోగం పెరిగిందని విద్యుత్ వినియోగానికి తగినట్లుగా ఇండస్ట్రియల్ కోసం ప్రత్యేక ఫీడర్, వాణిజ్య గృహ అవసరాల నిమిత్తం మరొక ఫీడర్ ఏర్పాటు చేయాలని కోరానన్నారు.నేను మాట్లాడిన మాటలను అవగాహన రాహిత్యంతో ప్రతిపక్షాలు వక్రీకరిస్తూ దుష్ప్రచారం చేస్తున్నాయన్నారు.మిర్యాలగూడ నియోజకవర్గానికి వివిధ అవసరాల నిమిత్తం నిత్యం 30 వేల మంది వస్తూ ఉంటారరన్నారు.దానిని దృష్టిలో ఉంచుకొని ఎలాంటి విద్యుత్ అంతరాయం తలెత్తకుండా వేరువేరు విద్యుత్ లైన్లు అడిగానన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి నియోజకవర్గంలో ఎక్కడ కూడా విద్యుత్ సమస్య తలెత్తలేదన్నారు.రైతులు , ప్రజలు విద్యుత్ సమస్య ఉందని ఎక్కడ రోడ్ ఎక్కలేదన్నారు.రాబోయే రోజుల్లో విద్యుత్ విద్యుత్ సరఫరాలో అంతరాయం తలెత్తకుండా అధికారులు కమిటీని ఏర్పాటు చేయాలని సూచించారు.చిరు వ్యాపారుల కోసం ఫ్లైఓవర్ క్రింద ఏర్పాటు చేస్తున్నాం మార్కెట్ ఏర్పాటుకు రైస్ మిల్లర్స్ కూడా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. వేర్వేరు విద్యుత్ ఫీడర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని టీజీఎస్పీడిసిఎల్ చీఫ్ ఇంజనీర్ బిక్షపతి అన్నారు. సమావేశంలో నల్లగొండ టిజిఎస్పీడిసిఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఐతగోని వెంకటేశ్వర్లు, డివిజనల్ ఇంజనీర్ ఎం. శ్రీనివాసచారి, ఎడిఇ కె. రవికుమార్, రవినాయక్, ఎఇ రవీందర్ రెడ్డి, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కర్నాటి రమేష్, మిర్యాలగూడ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గౌరు శ్రీనివాస్, బి.వెంకటరమణ చౌదరీ, బండారు కుశలయ్య, ఉపాధ్యక్షుడు ఘంటా అశోక్ రెడ్డిలు పాల్గొన్నారు.

# ప్రభుత్వం 6 గ్యారంటీలు ప్రజలకు అందించాలి

### ◆ బంగారిగడ్డలో ఇంటింటి సర్వే

**మిర్యాలగూడ నవభూమి, మార్చి 21:-** ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారెంటీ హామీలను అమలు చేసి వెంటనే పేదలకు అందించాలని సిపిఎం టూ టౌన్ కార్యదర్శి బావండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు ఎండి ఆయూబ్ డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని బంగారిగడ్డలో 29 వార్డు నుండి 33వార్డుల వరకు పోరు బాటలో భాగంగా ఇంటింటి సర్వే నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని హామీ ఇచ్చిందని కానీ అందులో ఒకటి రెండు మాత్రమే అమలు చేసి మిగతా వాటిని నిర్లక్ష్యం చేస్తుందని ఆరోపించారు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న పేద ప్రజలకు హామీలు అమలు కాకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెప్పారు. పేదలకు వెంటనే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, స్థలమున్నవారికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సాయం చేయాలని, అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు వెంటనే జారీ చేయాలని డిమాండ్ చేశారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2,500 ప్రతినెల ఇవ్వాలని, నిలిచిపోయిన గ్యాస్ సబ్సిడీలు వెంటనే మంజూరు చేయాలని కోరారు. అదే ఇండ్లలో ఉంటున్న వారికి 200 యూనిట్లు లోపు ఉచిత కరెంటు అందించాలని కోరారు. సర్వీస్ నెంబర్లు మార్చుకునేందుకు కొత్తగా ఉచిత కరెంటు కోసం దరఖాస్తు చేసుకునెందుకు ప్రభుత్వం అవకాశం కల్పించాలని కోరారు. అదేవిధంగా పెంచుతా మన్న ఆసరా పెన్షన్ వెంటనే పెంచి ఇవ్వాలని కోరారు. అనేక వార్డులలో రోడ్లు డ్రైనేజీ వీధి దీపాల సమస్య తీవ్రంగా ఉందని వెంటనే వాటిని పరిష్కరించి మౌలిక వసతులు కల్పించాలని కోరారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఈనెల 24, 25, 26న సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నామని పేద ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని దీక్షలను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఐద్వా సీనియర్ నాయకురాలు గాదె పద్మ, పాదురీ గోవర్ధనా, బీబమ్మ, పథాని శ్రీను, సోమయ్య, నక్క లక్షమ్మ, అనిల్, సాలమ్మ, దుర్గమ్మ, సరస్వతి, స్పందన పాల్గొన్నారు.



## గత పది సంవత్సరాలలో వ్యవస్థ మొత్తం

# ధ్వంసం చేశారు

- ప్రభుత్వ పథకాలాన్ని ప్రజలందరికీ చేరేలాగా చర్యలు తీసుకోవాలి
- గ్రామ కార్యదర్శి ఎంపిడిఓపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే
- మీకందరికీ న్యాయం చేసే బాధ్యత నాదే
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి




**వనపర్తి మార్చి 20(నవభూమి ప్రతినిధి):** గత పది సంవత్సరాలలో గ్రామాలను ధ్వంసం చేశారని ఏదుల రిజర్వాయర్ నిర్మాణంలో భూములు, ఇండ్లు కోల్పోయిన కొంకలపల్లి బండరాయిపాకుల నిర్వాసితులకు తాను అండగా ఉండి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానని వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి పేర్కొన్నారు. రేవల్లి మండలంలోని బండరాయిపాకుల గ్రామంలో ఐమాక్స్ లైట్ల ప్రారంభోత్సవం, హాస్పిటల్ భూమి పూజ కార్యక్రమంలో గురువారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పాల్గొని మాట్లాడారు. అనంతరం రేవల్లి మండలంలోని కొంకలపల్లి గ్రామంలో ఇండ్ల స్థలాల పట్టా పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కొంకలపల్లి ఆర్ అండ్ ఆర్ ఇల్లు నిర్మించుకున్న 331 లబ్ధిదారులకు ఇండ్ల స్థలాల పంపిణీ చేస్తున్నామని ఇంకా 23 పెండింగ్లో ఉన్నాయన్నారు. గతంలో ఆర్ అండ్ ఆర్ కమిటీలో బయట వ్యక్తులు ఉండేవారని వారిని మార్చి మీ ఇంటి సభ్యులనే కమిటీ మెంబర్లుగా ఉంచామని తెలిపారు. గత పాలకులు 10 సంవత్సరాల కాలంలో చేయలేని పనులు మేము అధికారంలోకి వచ్చిన వెంటనే దాదాపు కోటి లక్షల రూపాయలు స్థలమెచ్చిన ప్రజలకు వేశామని తెలిపారు. ఇవే కాకుండా నూతన గ్రామాలలో రోడ్స్ విద్యుత్ పనులు అన్ని ఒక్కొక్కటిగా చేస్తున్నామని తెలిపారు. అధికారంలోకి వచ్చిన అనాతి కాలంలోనే రేవల్లి మండలానికి రోడ్ల నిర్మాణం కోసం 14 కోట్ల నిధులు మంజూరు చేశామని, వీటితోపాటు రేవెల్లి ఏదుల రోడ్డు, తీగలపల్లి, నాగపూర్ రోడ్డు రేవెల్లి ఏదుల రోడ్డు, తీగలపల్లి నాగపూర్ రోడ్డు 31 కోట్లు టెండర్లు కూడా వేసామని తెలిపారు. వచ్చే నెలలో రేవెల్లి మండలానికి తహసిల్దార్ కార్యాలయం నిర్మాణం మొదలు పెడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చే ప్రారంభిస్తామని తెలిపారు. గత పదేళ్లలో గ్రామీణ వ్యవస్థను వ్యవస్థను పాలకులు ధ్వంసం చేశారని ఒక్కొక్కటిగా ఇప్పుడు సరి చేస్తున్నామని, మీకు న్యాయం చేసే బాధ్యత మీ బిడ్డ ఎమ్మెల్యేదే అని అన్నారు. ఇవే కాకుండా మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, ఉచిత విద్యుత్ సరపర, 500 రూపాయలకే సిలిండర్, అమ్మ ఆదర్శ పాఠశాలలను మహిళలకు 100 ఆర్టీసీ బస్సులు సోలార్ ప్లాంట్స్ వంటి వాటితో ఉపాధి కల్పిస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పథకాలు అందని వారు ఎవరైనా ఉంటే రేపు మీ గ్రామానికే ఎంపీడీవో వస్తారని, మీ సమస్యలను పరిష్కరిస్తారని ఏవైనా సమస్యలుంటే 15, 20 రోజుల్లో పరిష్కరిస్తారని కొంకలపల్లి గ్రామస్తులకు తెలిపారు. ఎవరి మాటలు నమ్మవద్దని వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో మన పార్టీని భారీ మెజార్టీతో గెలిపించాలని మీ అందరి ఆశీర్వాదం మాకు ఎల్లవేళలా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సుబ్రహ్మణ్యం, ఇరిగేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవీందర్ రెడ్డి, ఎమ్మార్వో లక్ష్మీదేవి, ఎంపీడీవో విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండల ఇన్చార్జ్ సత్య శీలా రెడ్డి, రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వాడల పర్వతాలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.






నవభూమి

పాలమూరు

అనుబంధం

21 మార్చి ,2025 శుక్రవారం పేజీలు:3

www.epaper.navabhoomi.in


# కూలీల సంఖ్య పెంచాలి



**గద్వాల, మార్చి 19 (ఆంధ్రజ్యోతి):** ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్యను పెంచాలని కలెక్టర్ బీఎం సంతోష్ సూ చించారు. బుధవారం జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలంలోని తాటికుంట, పెద్దొడ్డి, మల్దకల్, అమరవాయి, గద్వాల మండలం కుర్వపల్లి గ్రామాల్లో ఉపాధి పనులను పరిశీలించారు. పెద్దొడ్డి గ్రామం లో ఉపాధి హామీ పనుల వద్దకు వాహనా లు వెళ్లే సౌకర్యం లేకపోవడంతో బైక్పై వెళ్లాడు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించి అప్డేట్ లేక పోవడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతీ పనికి సంబంధించిన రికార్డులతో పాటు మస్టర్లను, కూలీల జాబ్కార్డులను అప్డేట్ చేసి ఉంచాల ని సూచించారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నం దున ఉదయం వేళల్లో పనులు పూర్తి చేసుకోవాల న్నారు. నర్సరీలను పరిశీలించి మొక్కలకు ప్రతీ రోజు నీరు పోయాలని సూచించారు. తాగునీటి పైపులు లీకేజీలు లేకుండా చూడాలని, రోడ్ల వెంట మురుగునీరు నిల్వ ఉండొద్దని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. అమరవాయి గ్రామంలో ఉపాధి పథకం ద్వారా వేస్తున్న సీసీ రోడ్లను పరిశీలించారు.

## కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ రోదనలకు

# బాధ్యులు ఎవ్వరు?



## జూరాల లెఫ్ట్ కెనాల్ నీటిని విడుదల చేయాలి

### బిజెపి మండలం అధ్యక్షుడు నాగరాజు యాదవ్

### పెబ్బేరు పట్టణ అధ్యక్షుడు క్రాంతి నాయుడు



**పెబ్బేరు మర్చి 20 నవభూమి:** భారతీయ జనతా బిజెపి రూరల్ మండలం అధ్యక్షుడు నాగరాజు యాదవ్ పెబ్బేరు పట్టణ అధ్యక్షుడు క్రాంతి నాయుడు ఆధ్వర్యంలో రైతులు ఎదుర్కొంటున్న సాగు నీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ జూరాల లెఫ్ట్ కెనాల్ నీటిని విడుదల చేయాలని కార్యనిర్వహక ఇంజనీర్ ఈఈ జగన్మోహన్ రెడ్డి, బీమా నీటిపారుదల ప్రాజెక్టు ద్వారా శంకర సముద్రం ప్యాకేజీ 27, రంగసముద్రం ప్యాకేజ్ 15 కి పూర్తిస్థాయిలో వాటర్ స్టోరేజ్ చేయాలని, కెనాల్ వెంట కంచ నిర్మూలన, పూడికతీతను వేగవంతం చేపట్టాలని డి ఈ కి వినతి పత్రం సమర్పించి సమస్యను వేగవంతంగా పరిష్కరించాలని ఈఈ తో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గౌని వేమారెడ్డి, బిజెపి వనపర్తి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్, బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు రాఘవేందర్ గౌడ్, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు నరసింహనాయుడు, ఓబీసీ మోర్చా, జిల్లా ఉపాధ్యక్షుడు రామకృష్ణ, విద్య సెల్ జిల్లా కన్వీనర్ నరసింహనాయుడు, తదితరులు పాల్గొన్నారు

## ఇఫ్తార్ మతసామరస్యానికి ప్రతీక

### జనని ఆసుపత్రి యజమాని డాక్టర్ జయచంద్రరెడ్డి





**వనపర్తి మార్చి 20(నవభూమి ప్రతినిధి):** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లింల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత మతసామరస్యానికి ప్రతీక అని జనని ఆసుపత్రి యజమాని డాక్టర్ జయచంద్రరెడ్డి అన్నారు. గురువారం పెబ్బేరు మున్సిపల్ కేంద్రంలోని జనని ఆసుపత్రి ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు ఆచరించే ముస్లింలకు ఇచ్చే ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రియాంక రెడ్డి, కాశి రెడ్డి, మస్తాన్ రెడ్డి, మైనార్టీ నాయకులు మౌలానా ఇబ్రహీం, బురన్,ఆర్బాబ్,అతీఖ్ పాషా, సందని, అసద్,మెయిన్, షబ్బీర్,తద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

### కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ఈ రోదనలకు

# బాధ్యులు ఎవ్వరు?

- ఎన్ని రోజులు పేద మధ్యతరగతి కుటుంబాలు అవస్థలు పడాలి?
- ఆసుపత్రి తీరు మారదా?... ఇంకా ఎన్నేళ్లు డాక్టర్ల కొనసాగింపు?
- ఆసుపత్రి నిర్వహణ పై మండిపడ్డ మాజీ మంత్రి చిత్తరంజన్‌దాస్
- డాక్టర్లను వెంటనే సస్పెండ్ చేయాలి తల్లోజు ఆచారి



**కల్వకుర్తి,మార్చ్ 19,నవభూమి:-** ఆ నిండు చూలాలు కన్న కళలు ఎంత సేపు నిలువలేదు.. నవమాసాలు మోసి మనస్ఫూర్తిగా చూసిముద్దాడాలన్న స్వప్నం ఆడి ఆశలు అయ్యాయి... బాబు పుట్టాడు అన్నప్పుడు ఆ పురిటినొప్పులను సైతం లెక్కచేయకుండ ఆ బాలింత ముసిముసినవ్వులు నవ్వింది... ఆ నవ్వు గంటన్నరలోపే గాలిలో కలిసిపోయిన హృదయవిషాదకరమైన సంఘటన కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో చోటు చేసుకుంది. కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామానికి చెందిన ఎముక నందిని (25), మూడవ కాన్పుకోసం సోమవారం ఉదయం ఆశవర్కర్ సహాయంతో ప్రభుత్వ ఆసుపత్రిలో చేరింది. మొదటగా ఆమెకు ఉదయం 11:30 గంటల సమయంలో సిజేరియన్ ఆపరేషన్ చేసి, మగబిడ్డకు పురుడు పోశారు. ఆ తర్వా త బిడ్డ ఎడవడం లేదంటూ,హైదరాబాదులోని నిలోఫర్ ఆసుపత్రికి వెళ్లాలని సూచించి,చేతులు దులుపుకున్నారు.నిమిషాల వ్యవధిలోనే అంబులెన్స్ మాట్లాడి హైదరాబాద్ తీసుకెళ్తాండగా తుక్కుగూడ వెళ్లగానే మార్గమధ్యంలో కన్నుమూశాడు. అంతకు ముందు పదినిమిషాల పాటు అంబులెన్స్ డ్రైవర్ పెట్రోల్ పోసుకోవడంలో ఆలస్యం చేయడం జరిగింది.రెండవ ఆపరేషన్ లో బిడ్డ క్షేమం.. తల్లి మృతి మొదట ఉదయం 11 గంటలకు చేసిన సిజేరియన్ ఆపరేషన్లో మగబిడ్డ చనిపోగా, రెండవ సారి 12 గంటల సమమంలో చేసిన ఆపరేషన్ లో రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం రాంపూర్ గ్రామానికి చెందిన శ్యామల (23), చనిపోతానని ఊహించలేకపోయింది. ఆపరేషన్ గదిలోకి వెళ్లే వరకు ఆ తల్లి బంధువులు, స్నేహితులతో మాట్లాడింది. ఆపరేషన్ గదిలోకి వెళ్లేముందు అమ్మ వెళ్లివస్తా అన్నమాటలు చివరి మాటలు అయ్యాయి. ఆపరేషన్ చేసిన వైద్యులు ఆడబిడ్డకు పురుడుపోశారు.. కానీ తల్లిని కాపాడలేకపోయారు.అధిక రక్తస్రావం అవుతుండడంతో, ఆసుపత్రిలో బెడ్ పై పడుకోబెట్టారు.రక్తస్రావం అవుతుందని.... బంధువులు,ఆసుపత్రి నర్సులకు తెలియజేసిన వారు స్పందించలేదు. చివరవకు వారు ఆగ్రహించడంతో హైదరాబాద్ జడ్జిఖాన ఆసుపత్రికి వెళ్లాలి అని చెప్పవడంతో వారికి ప్రభుత్వ అంబులెన్స్ డ్రైవర్ రాలేదు. అరగంట సమయం వృథా చేశారు.చివరకు అంబులెన్స్లో తీ సుకెళ్తుండగా మార్గమధ్యంలో ఈ తల్లి బిడ్డను చూడకుండానే మృత్యువులోకి వెళ్లింది. కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ఒకే రోజు ఒక నవజాతి శిశువు మృతి చెందడం,ఆ తర్వాత బాలింత మృతి చెందడంతో చుట్టు పక్కల గ్రామాల ప్రజలు ఉలికిపాటుకు గురైయ్యారు. ప్రభుత్వ ఆసుపత్రుల పై నమ్మకం కోల్పోవాల్సి వస్తోంది.డాక్టర్ల నిర్లక్ష్యంపై మండిపడ్డ మాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ పేదల ఆరోగ్యం, ఆసుపత్రుల నిర్వహణ కోసం లక్షల రూపాయలు కేటాయిస్తే, డాక్టర్లు,సిబ్బంది ఎవరికి సేవలు అందించాడకుండ ఇష్టానుసారంగా వ్యవహారిస్తున్నారని మాజీ మంత్రి చిత్తరంజన్దాస్ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నవజాతి శిశువు, పచ్చి బాలింత చనిపోయిన సంఘటనను దృష్టిలో పెట్టుకొని మంగళవారం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకరులత సమావేశంలోమాజీ మంత్రి చిత్తరంజన్ దాస్ మాట్లాడుతూ ప్రభుత్వ డాక్టర్లు పేదలకు వైద్య సేవలు అందించడం ఆసుపత్రులు పెట్టుకొని ప్రైవేట్ వైపు మొగ్గుచూపుతున్నారని ఆయన దుయ్యబట్టారు. వారి సొంత ఆసుపత్రులకు అధిక ప్రాధాన్యతను ఇస్తూ, ప్రభుత్వ ఆసుపత్రులను భ్రష్టు పట్టిస్తున్నారని దుయ్యబట్టారు. డాక్టర్ల నిర్లక్ష్యంతోనే ఇద్దరు మృతి చెందారని, ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎం.పి మల్లురవి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదారం రాజనర్సింహ్మకు తెలియపరుస్తానని ఆయన అన్నారు. కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో మందుల కొరత ఉండడం, డాక్టర్ల వట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. ఇలా




ఉంటే పేదలకు ప్రభుత్వంపై నమ్మకం పోతుందన్నారు. మరోమారి ఇలాంటి సంఘటనలు జరుగకుండ పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఆసుపత్రి ముందు మృతి చెందిన బాలింత కుటుంబ సభ్యుల ధర్నా ఆసుపత్రి ముందు మృతి చెందిన బాలింత శ్యామల కుటుంబ సభ్యులు ధర్నాకు దిగారు. ఆసుపత్రి డాక్టర్లు, సిబ్బంది సకాలంలో స్పందించక పోవడంతోనే బాలింత మృతి చెందిందంటూ మృతి రాలి బంధువులు, భర్త ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసులు ధర్నాను భగ్నం చేసే క్రమంలో వారు మహబూబ్ నగర్ చౌరస్తాకు వచ్చి,ధర్నా చేశారు.దీంతో ట్రాఫిక్ కు అంతరాయం కలిగింది. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి స్పందించి మృతురాలి భర్తకు ఉద్యోగం, పిల్లల చదువుకు భరోసా ఇవ్వడంతో పాటు అంత్యక్రియలకు 30 వేల రూపాయలు ఇస్తానని హామీ ఇవ్వడంతో వారు ధర్నాను విరమించారు.లిముమ్మాటికి ప్రభుత్వ హత్యే... టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజయగౌడ్ కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో జరిగిన రెండు మరణాలు ముమ్మాటికి ప్రభుత్వ హత్యలేనని టీఆర్ ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు విజయగౌడ్ అన్నారు. డాక్టర్ల నిర్లక్ష్యం, సిబ్బంది వైఫల్యం మూలంగానే నవజాతి శిశువు, పచ్చి బాలింత మృతి చెందడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులు సేవలు అందించడంలో పూర్తిగా విఫలమైందని ఆయన ఆరోపించారు.

